


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 9 జనవరి 2026 9 పేజీలు



ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన కలెక్టర్

- డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ
- మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలను, ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స వార్డు, రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రం ఉపేక్షించబోమని, వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు (మిగతా 2లో)



ఎప్పుడు ఎన్నికలు వచ్చినా

## బీజేపీ సిద్ధం

- కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి పోవాలంటే బీజేపీ అభ్యర్థులు గెలవాలి.
- గత రెండు సంవత్సరాల కాలంలో సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేశాను.
- బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కామారెడ్డినీ ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే అవకాశం
- కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**

2లో



## రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత..

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**

2లో



## 13 కేజీల గంజాయి పట్టివేత



- చాకచక్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ సిబ్బంది. 2లో
- అభినందించిన ఎక్సైజ్ సూపరిండెంట్ కె.మల్లా రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నాలుగు మండలాలకు చెందిన 214 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు. వృద్ధులకు త్వరలోనే (మిగతా 2లో)



# 13 కేజీల గంజాయి పట్టివేత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



నిజామాబాద్ నగరంలో ఎక్సైజ్ శాఖ పోలీసులు చాకచక్యాంగా వ్యవహరించి సుమారు 13 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సూపరెండేంటెంట్ మల్లారెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని ఎక్సైజ్ ఎస్ ఎచ్ ఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరెం డేంటెంట్ మాట్లాడుతూ.... గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు నిజామాబాద్ డిఈ సి ఐ,సీ ఏ సభ్యులు కంఠేశ్వర్ బైపాస్ రిలయన్స్ మార్ట్ వద్ద తనిఖీలు నిర్వహించగా 5 గురు నిందితుల వద్ద నుండి 13 నెస్త్రల ఎండుగంజాయి,5 సెల్ఫోన్లను స్వాధీనం తీసుకొని,5గురు నిందితు లు (2, మహిళలు,3 పురుషులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. పూజా సనార్ బ/్రి దేవరాజ్,=×ూ దీవులా ఉందా, నారిడిగొండ (వీ),ఆదిలాబాద్ మరొకరు,దుర్వాద బాయ్ జాదవ్ బ/్రి రమేష్, రూట్ ఆఫ్ కుపి (కె) అదిలాబాద్ (జిల్లా) వాసిగా, మూడవ వ్యక్తి బి.కిషన్ మోతిరామ్ గారే 5/6 మోడిరామ్ దాలే. రూట్ ఆఫ్ కిన్వట్, నాందేడ్ జిల్లా (9), మహారాష్ట్ర కు చెందిన వ్యక్తి గా నాలుగు వ్యక్తి ఇంద్రజిత్ టార్ఫ్ 5/ గోవింద్ సింగ్ టా ఏ, =/0 ఉమర్, యతమాత (అ) ( మండలం),ఐదవ వ్యక్తి మంజ వెంకట్రామ్ o/శీ దావులతో రూట్ ఆఫ్ చద్మాల్,గాంధారి (మండలం), కామారెడ్డి జిల్లా కూ చెందిన వారుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇట్టి కేసులో 41, 12 ఇద్దరు మహిళలు కలిసి మధ్యప్రదేశ్ లోని సిర్పుర్ పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి నుండి ఖస్త్ర గంజాయి 9000/- 2 కొనుకొచి కిన్వటాలో ూ3,ూ4లను కలుసుకొని బస్ ద్వారా నిర్మల్ వచ్చి నిర్మల్ నుండి నిజామాబాద్ బసు ద్వారా వచ్చి రిలా యన్స్ మార్ట్ వద్ద 15 కేజీ గంజాయి ఇస్తుండగా పట్టుకోవడం జరిగింది. 15.కేజీ లు అట్టి వ్యక్తుల నుండి 15000/- నెస్త్ర చొప్పున కొనుకొని, నిజామాబాద్ పట్టణంలో 20,000/- కేజీ కి అమ్ముతారని విచారణలో తెలిపాడు. 5 గురిని అరెస్ట్ చేసినట్లు వీరిలోఇద్దరు మహిళలు ముగ్గ్రు పురుషులు పట్టుపడినట్లు తెలిపారు. దీని విల ువ సుమారు 6లక్షల వరకు ఉంటుందని తెలి పారు. ఈ దాడిలో ఎస్ ఎచ్ ఓ స్వప్న,ఎస్ ఐ మల్లేష్, సుష్మిత, సిబ్బంది సునీల్, ప్రభాకర్,రవి, సంగయ్య,సౌమ్య, సుచరిత,సంజయ్ లను ఈ ఎస్ అభినందించారు.



## టీఎన్జీఓస్ కామారెడ్డి జిల్లా 2026 టేబుల్, వాల్ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట రెడ్డి ఆధ్వర్యంలో 2026వ సంవత్సరం గోడ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ రెండింటిని కామారెడ్డి జిల్లా గౌరవ కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ చేతుల మీదుగా టీఎన్జీఓస్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగుల ను ఉద్దేశించి మాట్లాడతూ సంక్షమ పథకాలను, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఉద్యోగులుగా తీసుకెళ్లి కామారెడ్డి జిల్లాలో ముందంజలో ఉంచాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. టి ఎన్ జి ఓస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల సాధనకు టీఎన్జీఓస్ కామారెడ్డి జిల్లా ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా పాలనాధికారి యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉద్యోగుల పైన ఉండాలని కోరడం జరిగింది. జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు మాట్లాడుతూ ఈ 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా ఉద్యోగులకు అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నేటి కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ సహాధ్యక్షులు సహాధ్యక్షులు ఎం చక్రధర్ జిల్లా కోశాధికారి ఎం దేవరాజు కేంద్ర సంఘ బాధ్యులు శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు జే శ్రావణ్ కుమార్ సిహెచ్ పోశయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి రమణ కుమార్ రాజిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ సంతోష్ కుమార్ పబ్లిసిటీ సెక్రెటరీ రాజ్ కుమార్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తాత్రి, లక్ష్మణ్, అశ్వక్ అర్బన్ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సృజన్ సృజన్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం కిషన్, కార్యవర్గ సభ్యులు అనుదీప్ రెడ్డి మోయిజ్ దోమకొండ యూనిట్ కార్యదర్శి రమేష్, ఆర్ అండ్ బి ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సంపత్ కుమార్ మరియు కలెక్టరేట్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని నేటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య వేల్పూర్**



హనుమాన్ నగర్ ( పడిగల్ శ రోడ్డు) వద్ద ఈనెల మూడవ తేదీన తోట వద్ద సుమారు 40 సంవత్సరం ల మగ వ్యక్తి అనారోగ్యంతో ఉండగా అతన్ని 108 అంబులెన్స్ లో నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం స్థానికులు తరలించారని ఎస్సై సంజీవ్ తెలిపారు. అయితే అతను ఈ రోజున చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. కావున ఇతని వివరాలు తెలిసిన వారు ఎస్సై వేల్పూర్ 8712659862, పోలీస్ స్టేషన్ వేల్పూర్ 8712659760 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## రక్తదానం చేసి తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడాలి

**- జిల్లా సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర**

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సోమవారం12 తేదీ రోజున లక్ష్మ దేవి గార్డెన్స్ లో ఉదయం 09 గంటల నుండి నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సూపరిండెండ్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా యువత తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. 2023 నుండి 2025 వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎస్పి రాజేశ్ చంద్రకి ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల సేమియా పురస్కారం 2026 ను ఎస్పీకి అందజేశారు. చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ బాలు, జమీల్, డాక్టర్ అనీల్, డాక్టర్ వేదప్రకాష్, ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్, పర్ష వెంకటరమణ లను ప్రత్యేకంగా అభినందించారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**సూర్య ఇందూర్**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ అగ్ని మాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా, ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికంగా నెలకు సగటున ఎన్ని సాధారణ ప్రసవాలు చేస్తున్నారు, సిజేరియన్లు ఇక్కడే అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ సిద్ధం

**సూర్య కామారెడ్డి టౌన్**

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోటీకి సిద్ధంగా ఉండాలనీ అన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి పోవాలంటే బీజేపీ అభ్యర్థులు గెలవాలనీ అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కామారెడ్డి మున్సిపాలిటీలో అన్ని విభాగాలలో సాధ్యమైనంత వరకు అవినీతి లేకుండా ప్రయత్నం చేశాననీ, దాదాపు 30 కోట్ల రూపాయల అప్పు తీర్చి సరియైన సమయానికి జీతాలు ఇచ్చే పరిస్థితికి వచ్చిందని అన్నారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కామారెడ్డి నీ ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందనీ అన్నారు. కార్యకర్తలు అంతా కలిసి పని చేసి బీజేపీ అభ్యర్థులు గెలిచేందుకు పని చేయాలని అన్నారు.

## రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత..

**సూర్య బాన్సువాడ రూరల్.**

పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లన్నీ అందంగా తీర్చిదిద్ది నునట్లు ఏర్పాటు చేయడమే ధ్యేయంగా ముందుకు సాగు తున్నామని ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రూ. 2.14 కోట్ల లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు గురువారం ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టణ అభివృద్ధిలో భాగంగా నాణ్య మైన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోం దని తెలిపారు. బిటి రోడ్డు నిర్మాణం పూర్తయితే అంబేద్కర్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గి,ప్రజలకు సౌకర్యవంత మైన రవాణా అందుబాటులోకి వస్తుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, పోచారం సురేందర్ రెడ్డి, జంగం గంగాధర్, నార్ల సురేష్, ఎజాజ్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, మహమ్మద్ గౌస్, దావుద్, లింగం, కోయగుట్ట గాజుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)


పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు. ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయ న్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోందని, కుటుంబ విభేదాలు బయటపడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కన్నీరు కార్చడం కూడా ఆస్తి వివాదాలకే సంకేతమని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల సమగ్ర అభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించాలి

## -బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి - అనిల్ పటేల్

**సూర్య రాజంపేట**

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా "బీసీ సబ్ ప్లాను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజంపేట మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ సమాజంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గాలు దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర వివక్షకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయిస్తున్నట్లు చూపుతున్నప్పటికీ, అవి పూర్తిస్థాయిలో ఖర్చు కాకపోవడం లేదా ఇతర పథకాలకు మళ్లించబడటం వల్ల బీసీలకు ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి



వరకు బీసీల కోసం కేటాయించిన నిధుల్లో భారీగా మిగులు ఉన్నాయని, ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సబ్ ప్లాన్ వల్ల ఆయా వర్గాలకు కనీస భరోసా కలుగుతుండగా, బీసీల విషయంలో మాత్రం అలాంటి రక్షణ లేకపోవడం అన్యాయమని అన్నారు. బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ లేకపోవడం వల్ల విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాల్లో తీవ్ర వెనుకబాటుతనం కొనసాగుతోందని తెలంగాణ అభివృద్ధిలో బీసీలు వెన్నెముకగా ఉన్నారని, వ్యవసాయం, చేతివృత్తులు, సేవా రంగాలు, చిన్న వ్యాపారాలు, కూలీ వ్యవస్థలన్నింటిలో బీసీల పాత్ర కీలకమని అనిల్ పటేల్ గుర్తు చేశారు. అలాంటి వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే బీసీ సబ్ ప్లాన్ అమలే ఏకైక మార్గమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలంగా విశ్వసిస్తోందన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లే బీసీలకు కూడా చట్టబద్ధత కలిగిన సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, కేటాయించిన నిధులు పూర్తిగా బీసీల అభివృద్ధికే ఖర్చయ్యేలా చట్ట పరిరక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యారంగంలో స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్ల నిర్మాణం, ఉపాధి రంగంలో నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి రుణాలు, వ్యాపార ప్రోత్సాహక పథకాలు బీసీ సబ్ ప్లాన్ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం తమ ఈ న్యాయమైన డిమాండ్‌ను గంభీరంగా పరిగణించి, బీసీల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే బీసీ సబ్ ప్లాన్ అమలు చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

# వికసిత్ భారత్‌ఉవికసిత గ్రామాలు లక్ష్యంగా గ్రామీణ అభివృద్ధికి విప్లవాత్మక మార్పు విబి-రామ్-జి (VB-RAM-G) చట్టం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి

**సూర్య ఇందూర్**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ – రోజ్‌గార్ ఔర్ అజీవిక మిషన్ (VB-RAM-G) నూతన చట్టం గ్రామీణ అభివృద్ధిలో ఒక విప్లవాత్మకమైన ముందడుగు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ చట్టంపై గందరగోళం సృష్టించి, సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి. గతంలో ఉన్న MGNREGA కింద 100 రోజులు మాత్రమే పని కల్పించేవారు, కానీ ఈ నూతన చట్టం ద్వారా 125 రోజుల ఉపాధి లభిస్తుంది. ఈ చట్టం వల్ల గ్రామీణ కార్మికులు తమ ఉపాధిని కోల్పోతారని జరుగుతున్న ప్రచారం కేవలం అపోహ మాత్రమే. పని కోరిన 15 రోజుల్లోగా పని కల్పించకపోతే వారికి 'నిరుద్యోగ భృతి'




చెల్లించే నిబంధనను ఈ చట్టంలో మరింత బలోపేతం చేశారు. గతంలో వేతనాల చెల్లింపులో జాప్యం జరిగేది, కానీ ఇప్పుడు ప్రతి వారం నేరుగా కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయడం జరుగుతుంది. ఒకవేళ వేతనాలు సరైన సమయానికి చెల్లించకపోతే, అదనపు పరిహారం (Compensation) చెల్లించే వెసులుబాటును కూడా ఈ చట్టంలో చేర్చారు. వ్యవసాయ సీజన్లో కూలీల కొరత రాకుండా, విత్తులు, నాట్లు మరియు పంటకోత సమయాల్లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు. గ్రామ పంచాయతీ మరియు గ్రామసభలే స్వయంగా తమ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. ఈ పథకం కింద ప్రధానంగా నీటి సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి ఆధారిత పనులు, విపత్తు నిర్వహణ వంటి నాలుగు రకాల పనులు చేపట్టనున్నారు. ఇందులో చెరువులు, చెక్ డ్యాములు, పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు, కాలువలు వంటి నిర్మాణా లతో పాటు, మహిళా స్వయం సహాయక బృందాల ఆదాయాన్ని పెంచే పనులను కూడా చేర్చారు. ఆధార్, బయోమెట్రిక్ అనుసంధానం ద్వారా నిధులు పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు, ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్కార్ లక్ష్మనారాయణ, నగ్గొల్ల లక్ష్మనారాయణ, నాయకులు ప్రమోద్, జ్యోతి, బద్దం కిసాన్, వీరేందర్, ఓం సింగ్, ఇప్పకాయల కిషోర్, తారక్ వేణు, మాస్టర్ శంకర్, బుర్గుల వినోద్, ఆమందు విజయ్ కృష్ణ, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారం కోసం సహకరించాలి

**సూర్య రెంజల్**



గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారంలో పాలకవర్గ సభ్యులు సహకారం అందించాలని సర్పంచ్ అత్తర్ మొహీనుద్దిన్ అన్నారు. రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో ఉన్నటువంటి త్రాగునీటి, వీధి దీపాల మరియు శానిటేషన్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగంగా సహకరించి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్థిక లావాదేవీల వాటిపై మాట్లాడారు. వార్డులలో సమస్యలలో ఉన్నటువంటి వాటిని దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అఫ్జల్ ఖాన్, వార్డు సభ్యులు సుల్తానా, రమేష్,దివ్య, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**సూర్య- భిక్కనూర్**



మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిపై, అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ బుధవారం మండల కేంద్ర శివారులో ఫార్మా కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేను దూషించడం సిగ్గుచేటన్నారు. ఫార్మా కంపెనీలు వద్దు అనే నినాదంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్,పర్యావరణ అధికారి సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యేపై అనుచిత వాక్యాలు చేయడమే కాకుండా అక్కడ ఉన్న బీజేపీ, ఇతర పార్టీ నాయకులపై దురుసుగా ప్రవర్తించాడని,అక్కడ గొడవ సృష్టించాలని చూసిన అతను ఒక్క మండల నాయకుడిగా ఉండి మండల ప్రజల సమస్యల గురించి పట్టుకోవలసింది పోయి స్వంత లాభం కోసం జనాలను తప్పుదోవ పట్టించాలని చూసిన అతను వెంటనే మండల జేఏసీకి మరియు ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మరియు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అంబరాన్ని తాకిన భోగి మంటలు పతంగుల పండుగ

**సూర్య బాల్కొండ**



శీతాకాలం వచ్చి సంక్రాంతి పండుగ పేరు వినగానే పిల్లల నుండి పెద్దలు సైతం ఇష్టపడేది పతంగుల పండుగ. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిస్సా, శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ లో గురువారం పతంగుల పండుగ వేడుక అంబరాన్ని తాకింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే రామలక్ష్మ విద్యార్థులతో కలిసి భోగి మంటలు వెలిగించారు. అంతకుముందు ఆమె విద్యార్థులతో కలిసి పతంగులను ఎగురవేశారు. భోగిమంటల చుట్టు విద్యార్థులు నృత్యం చేస్తూ సంబరాలను ఎంజాయ్ చేశారు. కార్యక్రమంలో మదర్ తెరిసా హైస్కూల్ హెడ్మాస్టర్ కే నర్సింహారెడ్డి, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ హెడ్మాస్టర్ కే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక... అధ్యక్షుడిగా హన్మండ్లు..

**సూర్య-నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని సంఘస్తులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మగ్గరి హన్మండ్లు, ఉపాధ్యక్షులు ద్యాగ రాజు, ప్రధాన కార్యదర్శి కోనేరు సుదర్శన్, కోశాధికారి తోట గణేష్, కార్యదర్శులు పిప్పెర శ్రీకాంత్, ఎద్దండి పోశెట్టి, సహాయ కార్యదర్శులు పుప్పాల నడిపి భోజన్న, పుప్పాల శ్రీకాంత్, సభ్యులు ఆర్మూర్ భోజారం, ద్యాగా గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ. ముందుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపినారు. గ్రామ అభివృద్ధి విషయంలో మున్నూరు కాపు సంఘం యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని సూచించారు. గ్రామంలో గల వివిధ కుల సంఘాలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# డి ఎల్ పిఓ ను సన్మానించిన సర్పంచ్, ఉపసర్పంచ్

**సూర్య రెంజల్**



బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజును సర్పంచ్ తిరుపతి లలిత హన్నశీడ్లు, ఉపసర్పంచ్ మనస రాకేష్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సందర్శించి రికార్డులను డి ఎల్ పి ఓ పరిశీలించారు. టాక్స్ లను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, గ్రామ అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలని సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి డీఎల్పీఓ గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్ కలిసి ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామ అభివృద్ధి కొరకు డీఎల్పీఓ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, గ్రామస్తులు హన్నశీడ్లు, రాకేష్ రెడ్డి లు ఉన్నారు.

# అంగన్వాడి పాఠశాల పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి పాఠశాలను సర్పంచ్ విజయ కృష్ణారెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా గర్భిణీ బాలింతలకు గుడ్లు పంపిణీ చేశారు. పిల్లలకు మెనూ ప్రకారం ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహారాలను అందజేయాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. పిల్లలు చదువుతోపాటు ఆటపాటలు కూడా ఆడించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే తమకు విన్నవించినట్లయితే పరిష్కార మార్గం చూపుతామని సర్పంచ్ విజయ కృష్ణారెడ్డి తెలిపారు.

# కర్మ ఫలితాన్ని,ధర్మాన్ని నమ్ముతా

## -సునీల్ కుమార్

**సూర్య,భీమ్‌గల్**



కర్మ ఫలితాన్ని,ధర్మాన్ని నమ్ముతానని,దైవం తనకు తోడుందని ఎలాంటి తప్పు చేయలేదని,కాబట్టే కోర్టు కేసును కొట్టివేసిందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమారు అన్నారు. శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ కొంతమంది జీఎస్టీ అధికారులు అత్యుత్సాహం వల్లే తన సంస్థ పై విచారణ జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం మరియు మిగతా రాష్ట్రాలలో ఐదు శాతం జీఎస్టీని బస్సుల మీద యధావిధిగా కట్టేవారమని కానీ మొత్తం మీద 12 శాతం జీఎస్టీ కట్టాలని ఒత్తిడి చేశారని దానివల్ల 28 కోట్లు అదనంగా జీఎస్టీ కట్టాలని తనపై తన సంస్థ పై విచారణ చేపట్టారని విచారణ సందర్భంగా తనను అరెస్టు చేయాలని చూసారని కోర్టుకు వెళ్లేసరికి ఒక వ్యక్తిని కావాలని ఇబ్బంది పెడుతున్నారని కోర్టు గ్రహించి తనను అరెస్టు చేయవద్దని జడ్జిమెంట్ ఇచ్చిందని అన్నారు. ఆరెంజ్ ట్రావెల్స్ సంస్థ నిష్పక్షపాతంగా నిజాయితీగా ప్రభుత్వానికి కట్టాల్సిన పనులన్నీ కడుతుందని ఇది కేవలం వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు మాత్రమే విచారణ జరిగిందని ఆయన అన్నారు. విచారణ సందర్భంగా టీ న్యూస్ మరియు నమస్తే తెలంగాణ పత్రికలు తనను ఎక్కడికి తీసుకెళ్తే అక్కడికి వచ్చి విషయాన్ని రాజకీయం చేయాలని చూశాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నన్ను వ్యక్తిగతంగా బదనం చేయాలని చూశారని కానీ అది సాధ్యపడలేదని కోర్టు తీర్పు తర్వాత వెంటపడ్డ టీవీ ఛానళ్లు ఒక్కటి కూడా కనిపించకుండా మాయమయ్యాయని అన్నారు. కావాలని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి గతంలోని తన పరిచయాలను వాడుకొని వారి టీవీ ఛానల్లలో మరియు బీఆర్ఎస్ సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయించారని కోర్టు తీర్పే వారందరికీ చెంపపెట్టు అయిందని ఆయన తెలిపారు. జీఎస్టీ విచారణ సందర్భంగా తనకు అండగా నిలిచిన బాల్కొండ నియోజకవర్గం ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఇసుకను తక్కువ ధరకు అందిస్తే వారి కళ్ళు మండుతున్నాయని వారి హయాంలో 6 వేలకు తక్కువ ధరకు ఇసుక ఏనాడు లేదని ఇప్పుడు 3000 లోపు వస్తే వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. తక్కువ ధరకు ఇసుకను అందిస్తే ఇసుక మాఫియా అని అంటున్నారని ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే చర్చకు రావాలని అన్నారు. బట్టాపూర్ లో క్రషర్ ద్వారా పదివేల క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకొని ఐదు లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి చుట్టుపక్కల రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డిది అని ఇలా అదనంగా క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి 112 కోట్ల రూపాయలు బకాయి ఉన్నాడని అలాగే కరెంటు బిల్లుల ద్వారా 52 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పటికీ ఏనాడు కక్షపూరితంగా వ్యవహరించలేదని మేము వీటిపై విచారణ జరపాలని ఎవరి మీద ఒత్తిడి తేలేదని అన్నారు. సంక్రాంతి లోపు ఏ తారీకునైనా తీసుకొని ముఖాముఖి చర్చా వేదిక పెట్టాలని సమయం తేదీ తెలపాలని ఎవరు అవినీతిపరుడు ఎవరు బకాసురుడు తేల్చుకుందామని ఒకవేళ చర్చకు రాకుంటే బట్టాపూర్ దొంగగా ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ప్రజల తరఫున నామకరణం చేస్తామని అన్నారు. ఇకనైనా ప్రశాంత్ రెడ్డి చిల్లర వేషాలు దొంగ పనులు మానుకోవాలని 120 కోట్లు ఖర్చుపెట్టి గెలిచి ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆ దొంగ పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మండల సర్పంచుల కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీబీపేట**



బీబీపేట మండల వ్యాప్తంగా నూత నంగా ఎన్నికైన సర్పంచుల ఆధ్వర్యంలో బీబీపేట మండల సర్పంచుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా మండలం లోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు సమావేశమై బీబీపేట మండ లం సర్పంచుల మండల కమిటీని ఎన్నుకున్నామని ఈ సందర్భంగా తెలిపారు. బీబీపేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ఎన్నికవ్వగా ఇస్సానగర్ సర్పంచ్ ధర్మగారి రాజా గౌడ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బీబీపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సాద్విక సాయినాథ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వగా కోశాధికారి గా కోనాపూర్ సర్పంచ్ రాజేష్ మరియు మండల సర్పంచుల ఫోరం సల హాదారులుగా గౌటే దేవయ్య శేరి బిబిపేట గొబ్బూరి సుధారాణి యాడారం ఆకుల సతీష్ యాదవ్ మాదాపూర్ రామగళ్ళ నాగరాజు మల్కాపూర్ దోర్నాల లక్ష్మ శ్రీనివాస్ శివార్ రామ్ రెడ్డి పల్లి తలారి ప్రవిత తుజాల్ పూర్ తదితరుల ఆధ్వర్యంలో బీబీపేట మండల సర్పంచుల కమిటీని ఎన్నుకు న్నామని ఈ సందర్భంగా తెలిపారు . ఈ సందర్భంగా నూతనంగా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన మట్టా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా అవకాశం ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల వద్దకే విద్యుత్ శాఖ అధికారులు

**-ప్రజా బాటలో ప్రతి రైతుకు ఉన్న విద్యుత్ సమస్య తీరుతుంది**
**-ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్, వై విజయ సారథి**

**సూర్య ఎల్లారెడ్డి**




రైతుల వద్దకే ప్రభుత్వం నేరుగా విద్యుత్ శాఖ అధికారులను పంపించి ప్రజా బాట కార్యక్రమం పేరిట రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణ పరిష్కారం కోసమే నేరుగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో ప్రజా బాట కార్యక్రమం పేరిట రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ వై విజయ సారథి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, ప్రజా బాట కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ ప్రజా బాట కార్యక్రమంలో సిఎండి కరుణాకర్, వరుణ్ రెడ్డి, ఆదేశాల మేరకు ఎస్సీ రవీందర్, డి విజయసారథి, ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సంతోష్ అధ్యక్షతన ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమం ద్వారా రైతుల విద్యుత్ సమస్యల పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డి ఈ వై విజయ సారథి మాట్లాడుతూ. రైతులకు విద్యుత్ సమస్యలు బోరు మోటర్ల వద్ద లూస్ పోల్స్ ట్రాన్స్ఫార్మర్ల ఇబ్బంది ఇతర సమస్యల పట్ల అవగాహన కల్పించారు. విద్యుత్ వాడకం పట్ల రైతులు కూడా శ్రద్ధ వహించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకరయ్య జిపిఓ రాములు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి పోలీస్ నాగరాజు, పోలీస్ సంతోష్, శివగారి సాయిలు, వెంకటరెడ్డి, పాండరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే అంక్సాపూర్ గ్రామంలో ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మోతే సర్పంచ్ డొల్ల రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోల్లా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారము మరియు ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన కల్పిస్తున్న మోతే జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఉపాధ్యాయులకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. విద్యార్థులు డ్రైఫ్రూట్స్ తో మరియు నేతితో పండ్లు కూరగాయలతో రకరకాల పదార్థాలను స్వయంగా చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి సి వి నరసింహారావు, వీఆర్వో హరిచరణ్ ,పాఠశాల ఉపాధ్యాయులు మంచే గణేష్, మహేందర్, రత్నయ్య, వెంకట నరసయ్య ,శ్రావణ శ్రీ ,కవిత, నవనీత, పిఆర్టియు జిల్లా కార్యదర్శి నంబి శ్రీనివాస్, ట్రైన్ టీచర్లు అంకిత, మమత ,పద్మ, హీన తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనం కోసం స్థలం ఎంపిక ...!

**- సర్పంచ్ అయ్యల సాయిలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ అయ్యల సాయిలు అధ్యక్షతన మొదటి గ్రామ సభ నిర్వహించారు . ఈ సమావేశంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణం గురించి చర్చించి స్థలంను ఎంపిక చేసి తీర్మానం చేయడం తో పాటు పలు సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతుల మహేందర్, ఆరోగ్య కార్యకర్త ఇందిర, అంగన్వాడీ టీచర్ మంజుల కార్యదర్శి ప్రసాద్, వార్డ్ మెంబెర్స్ జి. మహేందర్,శ్యామ్ యేసు, స్వరూప తో పాటు గ్రామస్తులు రాములు, అంజయ్య, రవీందర్, శ్రీను నవీన్ , కారోబార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిటీ ఎన్నిక..

**సూర్య-నవీపేట్**




కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల నూతన కమిటీని గురువా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, అధ్యక్షులు పర్లపల్లి శివశంకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి గంగాధర్, కమిటీ సభ్యులు రవీందర్ నాయక్, చంద్రయ్య, శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అంశాలపై కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సంఘం 1998 అక్టోబర్ 02 ఏర్పడిందని, దళిత, గిరిజనుల జనాభా తమాషా ప్రకారం నిధులు కేటాయింపు చట్టం చేయాలని 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కొరకు సామాజిక ప్రజాసంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్య ఉద్యమ నిర్వహించి ఎస్సీ, ఎస్టీల చట్టం సాధించిందని తెలిపారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు గురువారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్ర స్థాయిలో విద్యుత్ సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు, గ్రామస్తులు ప్రజా బాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని విద్యుత్ సిబ్బంది తెలిపారు. విద్యుత్ సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కారం కోసం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ బాలాజీ, వార్డు సభ్యులు శశికుమార్,లైన్ మెన్ అంజిరెడ్డి, ఏ ఎల్ ఎం లు ప్రభాకర్,శ్రవణ్,లు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య బాల్కొండ**



దాబా వెనుక ఓ వ్యక్తి గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్సై సూచించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి బాల్కొండ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు చిట్టాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న సాయి ధాబా వెనుక ఒక వ్యక్తి గంజాయి సిగరెట్ తాగుతున్నాడని సమాచారం రావడం వలన వెళ్ళి చూడగా ఆ వ్యక్తి గంజాయి సిగరెట్ తాగుతూ కనిపించాడని తెలిపారు. చిట్టాపూర్ గ్రామానికి చెందిన దాసరి ఉదయ్ కిరణ్ అని పోలీసులు గుర్తించారు. అతనికి టెస్ట్ చేయగా పాజిటివ్ రావడం తో గంజాయి ఎక్కడినుండి కొనుగోలు చేశారని అడుగగా నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం మోహల్లా గ్రామానికి చెందిన బుజిగే లాలప్ప అనే వ్యక్తి వద్ద కొన్నట్టుగా ఆ వ్యక్తి తెలిపారని ఎస్సై సూచించారు. పై అధికారుల అనుమతి మేరకు లాలప్ప ఇంట్లో పంచుల సమక్షంలో సోదా నిర్వహించగా 584 గ్రాముల ఎండు గంజాయి మరియు అతని పెరట్లో ఒక గంజాయి మొక్క దొరకడం తో వాటిని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారిని రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పని ప్రదేశాల్లో మహిళల రక్షణ చట్టం పై అవగాహన

**సూర్య ఇందూర్**




తెలంగాణ విశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్ బాలికల వసతి గృహంలో మహిళా రక్షణ చట్టాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది మహిళల రక్షణ గౌరవం పనిచేసే ప్రదేశాల్లో అవసరమని రాజ్యాంగంలో చట్టంగా పని ప్రదేశాల్లో మహిళల రక్షణ జూశీంష్ట్ర యాక్ట 2013లో భారత ప్రభుత్వం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి అన్నారు తెలంగాణ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన పని ప్రదేశాల్లో మహిళల రక్షణ చట్టాలను రక్షస్తూ అవగాహన సెల్ ను ఏర్పాటు చేశారు ఈ సెల్ కు అధ్యక్షురాలుగా ఆచార్య కరిమిండ్ల లావణ్య మాట్లాడుతూ సమాజంలో పురుషుల దుశ్చర్యాలు ఏమైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కోవాలని చెప్పారు పదిమంది కంటే ఎక్కువ మంది ఉద్యోగుల్ని ప్రతి సంస్థలో ఒక ఇంటర్నల్ కమిటీ ఉంటుంది ఏ ఇబ్బందులు ఉన్నా ఇంటర్నల్ కమిటీకి చెప్పాలని అన్నారు మహిళలకు గౌరానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే నేరం అనేది ముందుగా తెలుసుకోవాలన్నారు 1997 లో సుప్రీంకోర్టు ఇచ్చిన విశాఖ గైడ్లెన్స్ ఆధారంగా పోష్ చట్టం రూపొందించబడింది ఏ మహిళా ఆయన తన పని ప్రదేశంలో ఇలాంటి భయం లేకుండా చాటుకోవాలన్నదే ఈ చట్టం యొక్క అట్లా ఉద్దేశమని అవగాహన కల్పించిన ప్రాముఖ్య న్యాయవాది కవితా రెడ్డి గారు తెలిపారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ వన్ స్వప్న మాట్లాడుతూ భయం లేని చోట ప్రగతి ఉంటుందని మహిళలు సురక్షతంగా ఉన్నప్పుడు దేశ అభివృద్ధి చెందుతుందన్నారు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫోర్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి గారు మాట్లాడుతూ పోష్ చట్టం కేవలం మహిళల కోసమే కాదు ఇది ఒక ఆరోగ్యమైన సమాజం కోసం అని అన్నారు పనిచేసే చోట సరైన అవగాహన ఉంటే ఇబ్బందులు ఉండవన్నారు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి నాలుగు మరియు పని ప్రదేశాల్లో మహిళా అవగాహన సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డెన్ డాక్టర్ జ్యోత్స్న వివిధ శాఖల అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు

# ఆర్కేరేయిన్బో జడ్పిహెచ్ఎస్ దేవునిపల్లి పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలుఉ2026 సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని వివిధ విద్యా సంస్థల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రెయిన్బో స్కూల్, ఆర్కే డిగ్రీ కళాశాల, అలాగే జెడ్పీహెచ్ఎస్ దేవునపల్లి పాఠశాలలలో విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణి, సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు (ూవీఎ×లు) బి. శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీమతి టి. నాగరాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడడంలో గోల్డెన్ అవర్ కీలకమని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం అందించే రక్షణలు, ప్రోత్సాహకాలు గురించి విద్యార్థులకు వివరించారు. సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి బి. శ్రవణ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదం డ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

# ఉన్నత పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాల యందు ఫుడ్ ఫెస్టివల్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం ఆరు మల్లీశ్వరి గారి సమక్షంలో స్థానిక పాఠశాల ఎన్జీసీ ఇంచార్జ్ పి రఘునాథ్ మరియు బయో సైన్స్ ఉపాధ్యాయు రాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆరు నుండి పదో తరగతి చదువుతున్న పిల్లలందరూ వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిహెచ్ఎం మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ ఈ పాఠశాలలో నిర్వహించడం ఇది తొలిసారి అని చాలా ఆనందంగా ఉందని తెలిపారు .పిల్లలందరూ చాలా నైపుణ్యంతో అనేక రకాల పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు బెల్లం చిక్కిలు, రవ్వలడ్డులు, పానకం, బూరెలు ,టమాటా పలావ్ ,వెజ్ బిర్యానీ, మిక్స్ వెజిటేబుల్స్, డు నాట్ పానీ పూరి బిస్కెట్లు డబుల్ కా మీటా పాలకోవా, బెల్లం, లడ్డూలు, పల్లి లడ్డూలు, మిరపకాయ బజ్జీలు, ఆలు బజ్జీలు, మొదలైనవి తయారుచేసి విద్యార్థిని విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈ కార్యక్రమం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం కలుగుతుందని కార్బోహైడ్రేట్లు ప్రోటీన్లు ఫైబర్స్ విటమిన్స్ సంబంధించిన ఆహార పదార్థాల గురించి తెలుపుతూ వాటిని తినడం వల్ల మన ఆరోగ్యం చాలా బాగుంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం రవిచందర్, రాజేంద్ర, శ్రీదేవి, కాంతయ్య, సదాశివ్, దేవరాజ్, వినోద్ ,శ్రీలక్ష్మి, యమునా ,దేవ, సుకన్య ,జాన్సన్ ,వేణుగోపాల్ రెడ్డి, సి ఆర్ పి మూర్తి ,రాజు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# వాహనదారులు హెల్మెట్ ధరిస్తేనే భద్రత

**- బోధన్ ఏసీపీ శ్రీనివాస్**

**సూర్య బోధన్**

వాహనదారులు హెల్మెట్ ధరిస్తేనే భద్రత అని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం బోధన్ పట్టణంలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను బరువు కాకుండా బాధ్యతగా భావించాలని తెలియజేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ మన ప్రాణాలను కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో బోధన్ ఆర్టీవో శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ, రూరల్ ఎస్సై మశ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం

**సూర్య రెంజల్**



మండలంలోని దండిగుట్ట గ్రామ సర్పంచ్ ధనుంజయ్, ఉప సర్పంచ్ చరణ్ సింగ్ లను ఐకెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. గురువారం మండలంలోని దండిగుట్ట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను ఐకెపి ఆధ్వర్యంలో పూలమాల శాలువలతో ఘనంగా సన్మానం చేపట్టారు. మహిళ సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధిలో ఐకెపి పాత్ర కూడా కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శిభ శబ్నం, గ్రామ మహిళ అధ్యక్షురాలు సూర్య కుమారి, ప్రధాన కార్యదర్శి సుచరిత, వివో ఏ వరలక్ష్మి, వార్డ్ సభ్యులు నాగిరెడ్డి, రామచందర్, లత,వరలక్ష్మి,జయ, సాయిరాం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం కూరగాయల సాగు పై అవగాహన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో 'సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో మహిళా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉద్యాన శాఖ అధికారి రాజు మహిళా రైతుల ఉద్దేశించి మాట్లా డుతూ రసాయన మందుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులలో కూర గాయలు పండించి ఆరోగ్యానికి కాపాడుకోవాలని సూచించారు . సేంద్రియ వ్యవసాయం ,సహజ పద్ధతుల సాగు ,వర్మీ కంపోస్ట్ తయారీ జీవామృతం ,ఘన జీవామృతం వంటి అంశాలతో పాటు దేశి కూరగాయల విత్తనాలు సంరక్షణ వాటి వినియోగం పై అవగాహన కల్పించారు . దేశీ విత్తనాల వినియోగం పంటల నాణ్యతను పెంచడం కాకుండా వాతావరణ మార్పు లకు తట్టుకునే శక్తి, రోగనిరోధక, తక్కువ ఖర్చుతో సాగు వంటి ప్రయో జనాలు వివరించారు రైతులు స్వయంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకోవడం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. సేంద్రియ మరియు దేశీ విత్తనాల ఆదరిత వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడు తుంది .రసాయనాల వాడకం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రాజు సుస్థిర వ్యవసాయ కేంద్రం సి ఎఫ్ చింత శ్రీనివాస్, భార్గవ్, శ్రీకాంత్, గ్రామ కార్యదర్శిపి రమేష్, వివో ఏ మనోరంజని, గ్రామ మహిళ రైతులు పాల్గొన్నారు.

# మొగులాన్ పల్లిలో వేగంగా పారిశుద్ధ పనులు

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ మండలం మొగులాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇటీవల సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన కాట్రోతొ పూజారి,మొదటి నుంచే గ్రామంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో పేరుకుపోయిన మురికి నీరు, చెత్త కారణంగా ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటుండటంతో, పారిశుద్ధ పనులను ప్రాధాన్యతగా తీసుకున్నారు. గురువారం గ్రామంలోని పలువాడల్లో డ్రైనేజ్ కాలువలను శుభ్రం చేయించే పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షస్తూ వేగంగా చేపట్టించారు. పారిశుద్ధ సిబ్బంది తక్కువగా ఉండటంతో అదనంగా కూలీలను నియమించి,డ్రైనేజీలు శుభ్ర పరచ డం,మురికి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుం టున్నరు. ఈ చర్యల వల్ల గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడుతూ, దోమలు మరియు వ్యాధుల వ్యాప్తి తగ్గే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్య కరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ కాట్రోతొ పూజారి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,అభి వృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో ప్రారంభమైన ఈ పారిశుద్ధ చర్యలు గ్రామస్థుల్లో సంతో షాన్ని కలిగిస్తున్నాయి. అభివృద్ధి దిశగాగ్రామం ముందుకు సాగుతుందనే నమ్మకంప్రజల్లోవ్యక్తమవుతోంది.

# చెడు వ్యసనాల కారణంగా యువకుడు ఆత్మహత్య

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన నితిన్ 18 సంవత్సరాల యువకుడు చెడు అలవాట్లకు బానిసై ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుని తల్లి దేవవ్వ తెలిపిన వివరాల ప్రకారం, నితిన్‌కు చెడు అలవాట్లు ఉండటంతో వైద్యులను సంప్రదించి చికిత్స చేయించామని చెప్పారు. అనంతరం చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లి మందలించడంతో క్షణికావేశంలో అదే గ్రామానికి చెందిన అంజయ్య వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రాజంపేట ఎస్సై రాజు తెలిపారు.

# ఉరి వేసుకొని ఆత్మహత్య

**సూర్య బీబీపేట్**

మండల కేంద్రానికి చెందిన ఉసికెల శేఖర్ ( 56 ) మద్యానికి బానిసై జీవితం పైన విరక్తి చెంది. ఉరి వేసుకొని మృతి చెందినట్లు స్థానిక ఎస్. ఐ విజయ్ తెలిపారు. కుటుంబ సభ్యులు 2వ తేదీన సిద్దిపేట కు బయలుదేరి తిరిగి గురువారం ఉదయం చూసేసరికి ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య లలిత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రి కి పంపినట్లు ఎస్. ఐ విజయ్ తెలిపారు.

# తహసిల్ సిబ్బందికి వినతి పత్రం అందించిన మధ్యాహ్నం భోజన కార్మికులు...!

**సూర్య ఎల్లారెడ్డి**

మధ్యాహ్నా భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 10 వేల వేతనం, వెంటనే అమలు చేయాలి అని గురువారం ఎల్లారెడ్డి తహసిల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వాణి కి మధ్యాహ్నా భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాళ్లు సోఫియా, హేమలత , సిబ్బందితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారుఅనంతరం జిల్లా అధ్యక్షురాల్లు సోఫియా , హేమలత, బట్టు బాలమణి సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్నా భోజన నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి మధ్యాహ్నా భోజన పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షభకు గురవుతున్నారనీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడవలేక పోవడానికి కార్మికులే కారణమని ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారుజిల్లాకు సుమారు 8 కోట్ల రూపాయల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నవి, వెంటనే విడుదల చేయాలి. అదే విధంగా ప్రభుత్వము గ్రీన్ ఛానల్ను అమలు చేయాలి లేదా( పి ఫ్ ఎం ఎస్ ) ద్వారా బిల్లులు




అందజేయాలని కోరారు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారము కార్మికులకు 10 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు నేతనాలు పెంచాలని అదేవిధంగా పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, గ్యాసును సరఫరా చేయాలని కార్మికులకు సామాజిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగంలో నిర్వహించాల్సిన మధ్యాహ్నా భోజన పథకాన్ని సంట్రలైజ్డ్ కిచన్ విధానము పేరుతోనే ప్రైవేట్ సంస్థ అయిన అక్షయపాత్ర కు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి డ్రస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి అని అన్నారు . మధ్యాహ్నా భోజన పథకం పెండింగ్లో ఉన్న కోడి గుడ్లు, 9,10వ తరగతుల, 2000/- వేతనం బిల్లులువెంటనే విడుదల చేయాలి.. కేంద్ర ప్రభుత్వము మధ్యాహ్నా భోజన కార్మికులకు 600రూ గా ఇస్తున్నది సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం 26,000/-లు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్నా భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారము ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రభుత్వము విరమించుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ప్రకారం 10,000 రూపాయలు వేతనాన్ని అమలు చేయాలి. విద్యార్థులకు పౌష్టికాహారం అందించలనే లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు 25 రూాలు ఇవ్వాలి. లేదా విత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.కార్మికులకు పని భద్రత కల్పించాలి. గుర్తింపు కార్డు ఇవ్వాలి. తహసిల్దార్ ద్వారా ప్రొసిడింగ్ ఆర్డర్లు ఇవ్వాలి. డ్రెస్ కోడ్ అందించాలి. కార్మికులకు 10 నెలల వేతనం ఇస్తున్నారు. 12 నెలలకు ఇవ్వాలి మధ్యాహ్నా భోజన పథకం కార్మికులకు పి.ఎఫ్., ఇఎస్.ఐ., సామాజిక ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలి పత్రిక ముఖంగా కోరారు ఈ కార్యక్రమంలో. సంగీత, అంబవ్వ, సువర్ణ హుస్సేన్ బి, బసవయ్య, రమేష్, గోపాల్ తోపాటు తదితర మధ్యాహ్నా భోజన సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**- సర్పంచ్ తహసీన్ షరీఫ్**

**సూర్యలింగంపేట్**



గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని నల్లమడుగు సర్పంచ్ తహసీన్ షరీఫ్ అన్నారు. గురువారం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తూ గ్రామాన్ని అభివృ ద్ధి దశలో తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు.గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు,సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణంల పై చర్చించి తీర్మానం చేశామన్నారు.పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధికి సహకరి ంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు యాదవ్,పంచాయతీ కార్యదర్శి సావిత్రి రెడ్డి,పాలకవర్గ సభ్యులు,మెట్టు సావిత్రి, కొండ బాలమణి,కానుకుంట శ్రీనివాస్,కానుకుంట వెంకటేష్,కొండ రాజులు,కానకుంట సావిత్రి,బైండ్ల లక్ష్మ,గ్రామపెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## టేక్రియాల్లో ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

**-విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత**

**సూర్య కామారెడ్డి టౌన్**



టేక్రియాల్ గ్రామంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆధ్వర్యం లో గత ఏడు రోజులుగా నిర్వహి స్తున్న జాతీయ సేవా పథకం బాలికల విభాగం ప్రత్యేక శిబిరం శుక్రవారం ఘనంగా ముగిసింది.ఈ ముగింపు వేడుకలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, ఎన్ఎస్ఎస్ శిబిరాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.అనంతరం శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఏడు రోజులుగా గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్యం, అవగాహన ర్యాలీలు, సర్వేలు వంటి సేవా కార్యక్రమాలను మరియు తమ అనుభవాలను సభకు వివరించారు.శిబిరంలో చురుగ్గా పాల్గొన్న వాలంటీర్లకు అతిథుల చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజే శారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకర్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. శారద, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు మరియు విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్టు అదనపు ప్రభుత్వ ప్లీడర్ గా బాధ్యతలు తీసుకున్న జడల రజనీకాంత్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లా మినిస్ట్రీ, సెక్రట రీ పాపిరెడ్డి ఉత్తర్వుల మేరకు కామారెడ్డి జిల్లా కోర్ట్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా జడల రజనీ కాంత్ కు లా మినిస్ట్రీ నుండి ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది.

ఉత్తర్వుల ఆదేశానుసారంగా లా మినిస్ట్రీ, సెక్రటరీ ఆదేశాల మేరకు నేడు జిల్లా కోర్టులో ఏజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ కి ధన్యవాదాలు తెలిపారు. నాకు కల్పించిన విధులు సక్రమంగా పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధ ంగా ఈ అవకాశం కల్పించినటువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 2026 క్యాలెండరు ఆవిష్కరించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణానికి చెందిన 12వ వార్డు ఇంచార్జి బిజెపి నాయకులు చిన్నోల్ల రజినీకాంత్ రావు దేవునిపల్లి కామారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయం లో శాసన సభ్యులు కాటిపల్లి రమణారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 2026 సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చిన్నోల్ల రామకృష్ణ రావు బి.రాజు పాటిల్ కె. రవీందర్ మరియు ఉప్పు లక్ష్మపతి పెద్దోళ్ల గోపాల్ చినొల్ల రామకృష్ణ k. గోవర్ధన్ కంటలే రజినీకాంత్ సిరికొండ ప్రభాకర్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచే సఫాయి గా మారిన వేళ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామ సర్పంచ్ వినూ త్న రీతిలో ఆలోచన చేసి సఫాయిగా మారి మురికి కాలు వలో బ్లీచింగ్ పౌడర్ ను వేశారు. ఆయన సర్పంచి గా పదవి బాధ్యత స్వీకరించిన నుండి గ్రామ పరిశుభ్రత కు ప్రాముఖ్యత ఇస్తూ పనులు చేయిస్తున్నాడు. ఆయన ఎలా ంటి బేజషాలు లేకుండా సఫాయిగా మారి పనిని చేయ డం అనేది మేచ్చు కోదగ్గ విషయం.ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు.

## శ్రమదానంతో స్వచ్ఛత మత్తుకు వ్యతిరేకంగా ర్యాలీ

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆరవ రోజు గ్రామం లోని పరిసరాల పరిశుభ్రత వాటర్ ట్యాంక్ వద్ద క్లీన్ చేయడం జరిగి నది అలాగే పశువుల తొట్టిని శుభ్రం చేయడం జరిగినది అనంతరం గ్రామంలో డ్రగ్స్ మరియు అక్షరాస్యత పైన ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సదా మురళి. ప్రిన్సిపాల్ రసీదున్ అస్లాం అధ్యాపకులు సాయి ప్రసాద్ అనూష నీకత్ ఉన్నిసా బి సంతోష్ అబ్దుల్ నబీ, ఎన్ ఎస్ ఎస్ వాలంటార్ పాల్గొనడం జరిగినది

## మున్సిపల్ యుద్ధానికి సిద్ధం కండి

**- పెట్టకేలకు మున్సిపల్ ఎన్నికల నగర.!**

**సూర్య కామారెడ్డి టౌన్**




తెలంగాణ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికలు వేడి పట్టణా లలో మొదలైంది. దీనితో కామా రెడ్డి మున్సిపల్ ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో పట్టణంలో వేడి మొదలైంది " ఓటర్ల వేట....నాయకుల పాట",... ఓ పక్క రిజర్వేషన్లు మరోపక్క ఎన్నికల షెడ్యూలు ఖరారులో అధికారులు నిమగ్నమై ఉండగా, నాయకులూ రిజర్వేషన్లు ఎలా ఉంటా యో ఎన్నికల షెడ్యూలు ఏ తేదీన వస్తుందో అంటూ హడావిడి తో పాటు గందరగోళం మొదలైంది, గల్లీలో అంతా సిండికేట్లతో సంఘం నాయకు లతో ఆన్లైన్ , ఆఫ్ లైను ముచ్చట్లే ముచ్చట్లు... ముందుంది ముసళ్ళ పండగ అంటూ కొందరు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో రాజంపేట సీనియర్ నాయకులు పిట్ల శ్రీను, రాజంపేట బీజేపీ అధ్యక్షులు గుర్రాల రాము, బక్కోల బాల్ నర్స్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ప్రజలకు ప్రభుత్వ సహాయ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు తప్పిన ప్రమాదం

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గురు వారం షార్ట్ సర్క్యూట్ వల్ల విద్యా ర్థులకు పెను ప్రమాదం తప్పింది. సోలార్ ఇన్వేటర్లో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు అంటుకొని గదిలో పొగలు వ్యాపించడంతో తక్షణమే ఉపాధ్యాయుల స్పందించి సేఫ్టీ సిలిండర్ను ఉపయోగించి మంటలను ఆర్పివేశారు. సంఘటన జరిగిన సమయంలో విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి సర్పంచ్ ధర్మతేజ సందర్శించి షార్ట్ సర్క్యూట్ పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం

**-కాపర్ వైర్లు చోరీ**

**సూర్య బోధన్**



బోదన్ మండలంలోని కల్దుర్కిలో బుధవారం అర్ధరాత్రి దుండగులు రెచ్చిపోయారు. వ్యవసాయ క్షేత్రాల్లో ని ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసంచేసి, వాటిలోని కాపర్ వైర్, ఆయిల్ను ఎత్తుకెళ్లినట్టు కౌలు రైతు రాము తెలిపారు. గురువారం ఉదయం పొలానికి వెళ్లగా విషయం వెలుగుచూ డడంతో ట్రాన్స్ కో ఏ.ఈ.కి ఫిర్యాదు చేశారు. సాగు నీరందే సమయంలో విద్యుత్ పరికరాల చోరీతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అవసరం ఆలోచనలను రేకెత్తిస్తుంది

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
- విద్యార్థుల ఆలోచనలకు సృజనాత్మకత జోడించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్
- విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి విద్యార్థులతో చర్చించిన ఎమ్మెల్యే



**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

అవసరం ఆలోచనలను రేకెత్తిస్తుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి విద్యానికేతన్ హై స్కూల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సైన్స్ పేరు ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన స్థాలను పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తమ ఎదుర్కొం టున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించే దిశగా నిరంతరం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయంకి ప్లాస్టిక్ వ్యతిరేకతకు అలాగే రాబోయే తరాల సస్యశ్యామలత్వానికి అవసరమైన ఆవిష్కరణలను చేయాల్సిన గురుతుల బాధ్యత భావిభారత సమాజంప నేటి విద్యార్థులపైనే ఉన్నదన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యావ్యవస్థ పని చేయాలని సూచించారు. 53వ జాతీయ బాల వైజ్ఞాని ప్రదర్శనలో భాగంగా నేడు కామారెడ్డి లో జరిగిన రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కామారెడ్డి ప్రాంత విద్యార్థులలో నూతన పోకడల పట్ల ఆసక్తిని మరియు ఆవిష్కరణల ఆవశ్యకతను తెలియజేసింది. కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని సుమారు 8,000 మంది విద్యార్థులు నేడు ప్రదర్శనను తిలికించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చినటువంటి ఎనిమిది వందల ఎనభై ప్రదర్శనలను పరిశీలనాత్మకంగా పరిశీలించి కొత్త ఆలోచనలను తెలుసుకోవడమే కాకుండా తాము కొత్త ఆలోచనలను ఏ విధంగా చేసుకోవచ్చు స్ఫూర్తి పొందడం జరిగింది. ఈకార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారు విచ్చేసి ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వ్యక్తిగత ంగా ఒక్కొక్క విద్యార్థిని ప్రదర్శన పట్ల అవగా హనను పరిశీలిస్తూ ఆ ప్రదర్శనకు ఆలోచనను ఏ విధంగా పొందారో చర్చించడం జరిగింది. దేశ్పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇండియా నుండి మొట్టమొదటగా అమెరికా వెళ్లి ఇంటర్ ప్రిన్యూర్ నో చేపట్టడమే కాకుండా ఎంతోమంది నూతన స్టార్ట్ అప్పులకు ప్రోత్సాహాన్ని అంది స్తున్నటువంటి కల్నల్ నేటివ్ ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచి ఆవిష్కరణల ఆవశ్యకతను దానిని సమాజానికి ఏ విధంగా పరిచయం చేయగలమనే విషయాన్ని తెలిపారు. ఆగస్టు ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆగస్ట్రా ఫౌండేషన్ ప్రతినిధి రాజిరెడ్డి విద్యార్థులకు వివరించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. విద్యార్థులు పాఠ్యాంశ కార్యక్రమాల ప్రదర్శనలే కాకుండా సుమారు 25 పాఠశాలల నుండి నమోదైనటువంటి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాక ఆలోచన రేకెత్తే విధంగా అంగరంగ వైభవంగా రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కొనసాగి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసినటువంటి గైడ్ ఉపాధ్యాయులు జడ్జిమెంట్ కొరకు విచ్చేసిన జ్యూరీ మెంబర్లు విజయవం తంగా జరిపినారని జిల్లా సైన్స్ అధికారి సిద్ధి రామ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ హై స్కూల్ ఫౌండర్ కవి, పాఠశాల ప్రిన్సిపల్ జుబేర్, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా తుది ఓటరు జాబితా

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందిం చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, కమిషనర్ శ్రావణి, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొం దించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశిం చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఉద్దేశ్యపూ ర్వకంగా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ అనవసర తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్ గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించా లని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండా లన్నారు. పారదర్శకతను పాటిస్తూ, అప్రమత్త తతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచిం చారు. సమావేశంలో తహసిల్దార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ మహిళ సమైక్య" నూతన కార్యవర్గం" ఎన్నిక

- అధ్యక్షురాలిగా కవిత, ఉపాధ్యక్షురాలిగా రూపా - మహిళా సంఘాలు పంచసూత్రాలు పాటించాలి - మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో పట్టణ సమైక్య నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ సమాఖ్యల నుంచి వచ్చిన అధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో కవితను అధ్యక్షురాలిగా, రూపాను ఉపాధ్యక్షురాలిగా, మంజులను కార్యదర్శిగా, పద్మను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, టీఎంసీ రవిశంకర్, సీఓ అనసూ యతో పాటు వివిధ సమాఖ్యల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాలు తప్పనిసరిగా పంచసూత్రాలను పాటిం చాలని సూచించారు. రుణాలు తీసుకున్న మహిళలు వాటిని సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. అలాగే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలందరూ సంఘటితంగా పనిచేస్తే కుటుంబాలే కాక సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. నూతన కార్యవర్గం మహిళల సంక్షమం, ఆర్థిక సాధికారత కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చింది.

## ఐకెపి మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ స్రవంతి గౌడ్ కు సన్మానం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్న సాగర్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం కు సంబంధించిన నెలవారి జామ ఖర్చుల నిమిత్తం ప్రతి నెల పొదుపు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తారు అందులో భాగంగా ఈనెల గురువారం మహిళా సంఘం సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ సమావే శానికి నూతన సర్పంచ్ స్రవంతి సాయ గౌడ్ ఉపసర్పంచ్ నాగరాజును ఆహ్వానించారు ఐకిపీ మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు కర్రే యమునా ఆధ్వర్యంలో సంఘ మహిళా సభ్యులు గ్రామ సర్పంచ్ స్రవంతి సాయ గౌడ్ , ఉప సర్పంచ్ నాగరాజు గారికి శాలువాతో సన్మానించి మేముంటో అందజేసారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రీ యమునా తో పాటు గ్రామ మహిళా సంఘం సభ్యులు ఐకెపి సిసి రమేష్ గౌడ్, వివో ఏలు, ఆంజనేయులు తోపాటు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప వ్యక్తుల చరిత్ర తెలియజేసేందుకే వ్యాసరచన పోటీలు

**సూర్య లింగంపేట్**



భారతదేశ గొప్ప వ్యక్తుల చరిత్ర నేటి తరానికి తెలియజేసేందికే వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగిందని యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మన్నేకృష్ణ తెలిపారు. గురువారం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ వ్యాసరచన పోటీలు స్వామి వివేకానంద రచనలు బోధనలు ప్రస్తుతం ఉన్నటువంటి విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై నిర్వహించడం జరిగిందన్నారు. లింగంపేట్ మండలంలోని నల్లమడుగు,పరుమల్ల,లింగంపేట్ గ్రామాల విద్యార్థులు 34 మంది అబ్బాయిలు,19 మంది అమ్మాయిలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 21న అప్పల ప్రసాదరావు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల బృందానికి యువశక్తి ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు చిలుక శ్రీనివాస్,పురుషోత్తం,అనిల్, రాజారాం రమేష్,పోతరాజు లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట

-ఏడి చీకోటి మల్లేష్

**సూర్య లింగంపేట్**




వినియోగదారుల విద్యుత్ సమస్య లు పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నమని ఏడి చీకోటి మల్లేష్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రాధా నారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన ప్రజా బాట కార్యక్రమం నిర్వహించామన్నారు. గ్రామంలో ప్రధాన వీధుల ర్యాలీ నిర్వహించి గ్రామస్తుల విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. సర్పంచ్ కోరిక మేరకు గ్రామంలో సింగిల్ ఫేస్ డిటిఆర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న నాలుగు డామేజ్ తొలగించేసి నూతన పోల్లు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. లింగంపేట్ సబ్ డివిజన్లో గల లింగంపేట్ సెక్షన్ ముస్తాపూర్,ఎస్ఎస్ రెడ్డి, సెక్షన్ భవానిపేట్ ,గ్రామాల్లో విద్యుత్ శాఖలో ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే లూస్ లైన్స్ కానీ వంగిన పోల్స్ కానీ లో వోల్టేజ్ సమస్యలు రెక్టిఫైడ్ చేయడం జరుగుతుం దన్నారు. విద్యుత్ విషయంలో వినియోగదాలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్,శెట్టిపల్లి సంగారెడ్డి ఏఈలు భాస్కర్, హరీష్ రావు,లైన్మెన్లు మోతిలాల్,రాజా గౌడ్, లక్ష్మనారా యణ,ఆదిరెడ్డి,ప్రసాద్ గౌడ్,ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో జరిగిన పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈ సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ.

-సామ్రాజ్యవాదుల కంటే బీజేపీ మరింత ప్రమాదకరమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నం దును ఆయన తీవ్రంగా విమర్శించారు

-దేశానికి దిశా నిర్దేశం చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా కోట్లాది పేద కుటుంబాలకు ఉపాధి భద్రత లభించిందని, అది నిశ్శబ్ద విప్లవానికి నాంది పలికిందని తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం అదే చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-కాంగ్రెస్ ప్రభుత్వాలు భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ, వరకట్న వ్యతిరేక చట్టం, అంటరానితనం నిర్మూలన, 20 సూత్రాల ఆర్థిక పథకం, హిందూ కోడ్ బిల్, ఆహార హక్కు చట్టం వంటి అనేక చట్టాల ద్వారా దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులు తెచ్చాయని ఆయన గుర్తుచేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం ఒక్క కొత్త చట్టం కూడా తీసుకురాకుండా, కాంగ్రెస్ తెచ్చిన చట్టాలన్నింటినీ రద్దు చేసే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు.

– కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ రాబోయే మున్సిపల్,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షంచారులి

– కొత్త నిబంధనల ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలి అనే విధానం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాన్ని రద్దు చేయడానికి ఉపయోగపడుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి, దక్షణ రాష్ట్రాలతో వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుపట్టారు.

– మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రలను ప్రజలకు వివరించి, కొత్త ఉపాధి చట్టం రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఆందోళనల్లో రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలందరూ పాల్గొంటారని తెలిపారు, ఈ సమావేశానికి,డిప్యూటీ సీఎం, బట్టి విక్రమార్క గారు, మీనాక్ష నటరాజన్ గారు, ఏఐసీసీలు, పిసిసిలు,పెద్దలు మరియు మంత్రాలతో కలిసి భవిష్యత్తు కార్యచరణ పై చర్చించారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలకు చలో ఖమ్మం పిలుపునిచ్చిన జిల్లా సిపిఐ కార్యదర్శి దశరథ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




భారత కమ్యూనిస్టు పార్టీ. CPI. వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మాచరెడ్డికి చేరిన ప్రచార జాత. ఈ జాత సందర్భంగా మాచారెడ్డి చౌరస్తాలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. మాట్లాడుతూ. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న కమ్యూనిస్టు పార్టీ ఏకైక పార్టీ సిపిఐ అని ప్రజల సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు ఇప్పటివరకు వందేళ్లు దాటి పూర్తి చేసుకుందని స్వతంత్ర ఉద్యమంలో సైతం పాల్గొన్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని ఆయన అన్నారు అదేవిధంగా మాచారెడ్డి మండలం రైతు లు నిరుద్యోగులు యువకులు ఉన్న బీడీ కార్మికులు ఉన్న మండలం అని అయినా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పార్లమెంట్లో ఆమోదం చేసిన చరిత్ర కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అన్నారు అదేవిధంగా గతంలో ఇచ్చినటువంటి హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ అమలు చేయలేవని ఈ సందర్భంగా జనవరి 18వ తేదీన చలో ఖమ్మం ఐదు లక్షలకు ప్రజలతో సిపిఐ నాయకులతో బహిరంగ సభ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నిరుద్యోగులకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు అన్నారు అదేవిధంగా ఎల్ఐసి రైల్వే ఆర్టీసీ సింగరేణి ఉత్తర రంగాలను ప్రైవేట్ పరం చేయడంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయం లేకుండా ముందుకెళ్లడం జరిగిందని వారన్నారు పెరిగిన ధరలను తగ్గించాలని. ఎరువుల ధరలు తగ్గించాలని కార్మికులకు పని భద్రత కల్పించాలని జాత సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సాయ కార్యదర్శి. పి బాల్రాజ్. సిపిఐ జిల్లా నాయకులు దేవయ్య ఈశ్వర్. సిపిఐ మాచారెడ్డి నాయకులు దేవరాజ్ మామిళ్ళ రమేష్ గంగాధర్ సురేష్ ఎల్లయ్య కే మల్లేష్. ఎస్.కె అహ్మద్ శివరాజు ఈ ప్రచార జాత లో పాల్గొనడం జరిగింది

## ఈనెల 17 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

**- టార్చ్ ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ మధుమోహన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ -2025-26 స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, కామారెడ్డి అనుమ తిలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధ్వర్యంలో సి.యం. కప్-2025-26 టార్చ్ ర్యాలీ గురువారం రోజున స్థలంగ్లానూ బాయ్స్ హై స్కూల్ నుండి ఇందిరాగాంధీ స్టేడియం, కామారెడ్డి వరకు ఉదయం. 10.00 గం,,ల కు జిల్లా అదనపు కలెక్టర్ (LB) మధుమోహన్ జిల్లా గ్రంథలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పచ్చ జెండా ఊపి టార్చ్ ర్యాలీనీ ప్రారంభించారు. అక్కడి నుండి మొదలుకొని నిజాంసా చౌరస్తా - మున్సిపల్ ఆఫీస్ - న్యూ బస్టాండ్ - గవర్న మెంట్ డిగ్రీ కాలేజ్ మీదుగా ఇందిరాగాంధీ స్టేడియం లో ర్యాలీ ముగించడం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (LB) మాట్లాడు తూ క్రీడాకారులను అంతర్జా తీయ స్థాయికి చేర్చేందుకు 2028 లో జరగనున్న ఒలింపిక్ క్రీడలలో మరిన్ని పథకాలు సాధించేందుకు గ్రామాల నుంచి పట్టణం వరకు యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిం చాలని కోరారు మరియు జిల్లా గ్రంథల య చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ సి.యం.కప్-2025-26 లో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ముఖ్యమంత్రి కప్ - 2025 యొక్క 2వ ఎడిషన్ లో తమ ప్రతిభ ను కనబరచాలని కోరారు క్రీడల వల్ల మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందని తెలియజేశారు.గ్రామపంచాయతీ స్థాయి జనవరి 17nd నుండి 22nd వరకు గ్రామపంచాయతీ స్థాయి ఆట లు, జనవరి 28th నుండి 31st వరకు మండల, మునిసిపల్ స్థాయి, 2026 ఫిబ్రవరి 03తీస నుండి 07th వరకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి ఫిబ్రవరి 10th నుండి 14th వరకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించాలని కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయికి కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ఉత్తమ జట్టును ఎంపిక చేయాలని కలెక్టర్ సార్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 19th ఫిబ్రవరి 2026 నుండి 26th ఫిబ్రవరి 2026 వరకు జరుగు తాయి.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, కామారెడ్డి జిల్లా గ్రంథలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి రాజు , అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, సెక్రెటరీ కే.పి అనిల్ కుమార్ , హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలం లింగం , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ హీరా లాల్ , పేట.టి.యస్ సెక్రెటరీ నోముల మధుసూదన్ రెడ్డి, టి.జి పేట ప్రెసిడెంట్ స్వామి గౌడ్, TNGO'S అధ్యక్షుడు వెంకట్ రెడ్డి బి.సి సంఘం జిల్లా అధ్యక్షుడు. నిల నాగరాజు వివిధ క్రీడ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు యువతి యువకులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, కాలేజీ మరియు పాఠశాల విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సి.యం.కప్- 2025 టార్చ్ ర్యాలీ ని విజయవంతం చేశారు అని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి శ్రీ.రంగ వెంకటేశ్వర్ గౌడ్ గారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అర్బన్ ఎమ్మెల్యే నివాసం

**-గురు స్వామి బల్యపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ కిసాన్ వేర్ హౌస్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దంపతులతో సహా వారి కుటుంబ సభ్యులు, ఆయన తనయుడు ధన్ పాల్ ప్రణయ్ స్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే స్వస్థలం కిసాన్ వేర్ హౌస్ వేదికగా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కిసాన్ వేర్ హౌస్ లో వారి తనయుడు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి మరియు అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడిపూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సతీమణి శ ధన్ పాల్ మణిమాల తో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా బిక్షను ఏర్పాటు చేశారు. బల్యపల్లి సుబ్బారావు గురు స్వామి మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకులు దొరకడం మన అదృష్టమన్నారు. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కి, హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను" ఆయన బాటలో వారి తనయులు ఆధ్యాత్మిక బాటలో నడవడం గొప్ప విషయం అని ఆయన తనయుడు ధన్ పాల్ ప్రణయ్ స్వామి అయ్యప్ప మాలధారణ వేసి ఇంత గొప్పగా ఓ పండగ వాతావరణం లో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ హైందవ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపరమని ముఖ్యంగా సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లలాంటివన్నారు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడుస్తుంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అని అన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారన్నారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదని, ఇది మనస్సును శుద్ధి చేసే సాధన, శరీరాన్ని నియంత్రించే నియమం అని అన్నారు. ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం అని అన్నారు. ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలే అని, ఒకరి పై మరొకరికి గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధయ ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజం లో ఐక్యత, కుటుంబాల్లో ఆనందం, ప్రతి ఇంట్లో సంపూర్ణ ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని స్వామి వారిని భక్తి శ్రద్ధతో పూజించారు.

**స్వామియే శరణం అయ్యప్ప..**

## ఈవీఎంల గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతి నెల నిర్వహించే తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన జజ కెమెరాల పనితీరును పరిశీలించి, సంబంధిత రిజిస్టర్లో సంతకం చేశారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కలెక్టర్ ఎస్పీ లతో అవగాహన కార్యక్రమం

**సూర్య, కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ చైర్‌పర్సన్ నాగరాణి జడ్జ్ లు పాల్గొని విద్యార్థులు, వాహనదారులు, ప్రజలతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రహదారి నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు స్వయంగా పాల్గొని రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణం వాహనదారుల నిర్లక్ష్యం, ట్రాఫిక్




నియమాల ఉల్లంఘనేనని ఉద్ఘాటించారు. ప్రతి వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతా యుతంగా వాహనం నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని ఆయన ప్రజలను కోరారు. గతంలో చేపట్టిన 'కిడ్స్ విత్ ఖాకీ' వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రత అంబాసిడర్లుగా మారి సమాజంలో మంచి మార్పు తీసుకువచ్చారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. విద్యార్థులు, యువత కేవలం తామే కాకుండా తమ తల్లిదండ్రులకు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని, పోలీసుల చర్యలకు ప్రజల సహకారం తోడైనప్పుడే ప్రమాద రహిత జిల్లాగా మార్చగలమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించేందుకు చర్యలు

**- నాగిరెడ్డి పేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ - బాధితులతో గౌరవంగా వ్యవహరించి తక్షణ పరిష్కారం చేయాలి**
**- జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర**

**సూర్య, నాగిరెడ్డి పేట్**

జిల్లాలో క్రైమ్‌రేటు తగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.గురువారం నాగిరెడ్డిపేట్ పోలీస్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది అందరితో మాట్లాడారు. పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ని అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదులపై సరైన రీతిలో క్షణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...నేరాలను అదుపులోకి తీసు




కొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా వ్యక్తులు ఆత్మహత్యలకు పాల్పడకుండా, ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 2025 సంవత్సరంలో ఆరు శాతం నేరాల సంఖ్య పెరిగిందని, ప్రస్తుత సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుత చలికాలంలో విపరీతంగా మంచు కురుస్తుండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, మంచు కురిసే వేళల్లో వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అప్రమత్తతతో వాహనాలు నడపాలన్నారు. వాహనం నడిపే సమయంలో చిన్న నిర్లక్ష్యం చేసినా కుటుంబాలు రోడ్డు పాలవుతాయని పేర్కొన్నారు.రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో చైనా మాంజాను నిషేధించినట్లు, చైనా మాంజాను విక్రయించిన, కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అధిక వడ్డీతో అమాయకులను మోసం చేస్తున్న వడ్డీ వ్యాపారస్తుల వివరాలు సేకరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాత్రి వేళల్లో ముఖ్య కూడళ్ల వద్ద గస్తీని ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా గ్రామాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మేకలకు గొర్రెలకు మసూచి టీకాలు



**సూర్య వేల్పూర్**

ఈరోజు వేల్పూరు మండలంలోని మోతే మరి యు అక్లూర్ గ్రామంలో గొర్రెలు మరియు మేక లకు అమ్మ తల్లి ( మసూచి ) టీకాలు ఉచిత ంగా వేయడం జరిగిందిఅని మండల పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్ర మాన్ని మోతె గ్రామంలో సర్పంచ్ డొల్ల రమేష్ ఉపసర్పంచ్ పరంజ్యోతి కుమార్ మరి యు అక్లూర్ గ్రామంలో సర్పంచ్ జిన్నా జనార్ధన్ ఉప సర్పంచ్ సురేందర్ ప్రారంభించా రు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారులు అందరూ ఈ అమ్మ తల్లి టీకాల కార్యక్రమాన్ని తమ జీవాలకు టీకాలు వేయించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాల ని సూచించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి ఈ బొబ్బరోగం ( అమ్మ తల్లి లేదా మసూచి) వ్యాధి ఎప్పుడైనా సరే ఎక్కువగా వేసవి లేదా చలికాలంలో సోకుతుంది అని ఈ వ్యాధి గొర్రెలకు ఎక్కువగా సోకుతుంది అన్నారు. వైరస్ చే కలుషితమైన గాలి మేత నీరు వీటివల్ల ఎక్కువగా చూపుతుంది అన్నారు. ఈ అంటువ్యాధి మందలోని ప్రవేశించిన తర్వాత రెండు నుంచి మూడు వారాల్లో మంద మొత్తం వ్యాపిస్తుంది 50% పెద్ద గొర్రెలు 80% పిల్లలు మరణించే ప్రమాదం కూడా ఉంటుంది వైరస్ ప్రవేశించిన వారం తర్వాత లక్షణాలు కనిపిస్తాయి జ్వరం 106 నుంచి 108 డిగ్రీలు ఉంటుంది వెంట్రుకలు లేని ప్రాంతాలలో తొడ కింది భాగాలలో తోక కింద పెదవులు ముక్కు రంధ్రాలు కనురెప్పలు పొదుగు ఇలా అన్ని భాగాలలో ఎర్రటి దద్దులు ఏర్పడి పొక్కులు ఏర్పడతాయి అవి చీము కట్టుకుపోయి వాటి వల్ల దురద వల్ల గోడలకు శరీరాన్ని రుద్దుతుంటాయి కళ్ళ నుండి నీరు నోటి నుండి చొంగా ముక్కు నుండి చీమిడి కారుతుంది ఇది శ్వాస కోసం వ్యవస్థను ఆశించి నిమోనియా లక్షణాలు చూపిస్తాయి శ్వాస కూడా కష్టమవుతుంది జీర్ణ వ్యవస్థకు వస్తే రక్త విరోచనాలు సంభవిస్తాయి ఈ వ్యాధి నివారణకు న ప్రతి సంవత్సరం టీకాలు తప్పకుండా వేయించాలి . ఈ మసూచి వ్యాధి లేదా షీప్ బాక్స్ వ్యాధి వల్ల జీవాల పెం పకదారులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున టీకాలు జీవాలు అన్నిటికీ కూడా ఈ మసూచి వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో పశు వైద్య సిబ్బంది సురేష్, గంగాధర్, ఎల్ ఎస్ ఏ దయానంద్, వాజిద్, గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## అడవి లింగాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు....!

**-సర్పంచ్ సంతోష్ చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్న విద్యార్థులు**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు , ఏడు రోజుల అడవి లింగాల గ్రామాన్ని సందర్శించి అక్కడి పరిసరాలను పాఠశాలలను ఎన్ఎస్ఎస్ క్యాంప్ విద్యార్థులు శుభ్రపరిచారు అనంతరం క్యాంపు ను గురువారం విజయవంతంగా ముగించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఈ లక్ష్మనారాయణ మాట్లాడుతూ ముళ్ళ పొదలు , కలుపు మొక్కలను శుభ్రం చేయడం అదేవిధంగా డ్రైనేజీ శుభ్రం చేసే విధానం చాలా చక్కగా చేసి వివిధ రకాల కార్యక్రమలలో పాల్గొన్నందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మంగలి సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అడవి లింగాల గ్రామం తరపున కృతజ్ఞతలు అందజేశారు . ఎన్ఎస్ఎస్ వాలంటరీలు అందరూ ఊరిని చక్కగా శుభ్రం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలెంటైర్లు అందరికీ ప్రిన్సిపల్ సర్పంచ్ ఉప సర్పంచ్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి శంకరయ్య, సీనియర్థ్యాపకులు ఏ ప్రభాకర్ రావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు అని ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎస్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలం కాంగ్రెస్ నాయకులు, నూతన సర్పంచులు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు కలిసారు. రాష్ట్రంలోనే ఎల్లారెడ్డి నియోజకవర్గం సర్పంచ్ లు ఏకగ్రీవలతో మొదటి స్థానంలో నిలిపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో జరగబోయే నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యేను కోరారు.నూతనంగా ఎన్నికైన శెట్పల్లి సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఎమ్మెల్యేకు శాలువతో సత్కరించారు.ఎమ్మెల్యేను కలిసిన వారు మదన్మోహన్ యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు నగేష్,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సాయికుమార్, కొర్పోల్ లక్ష్మణ్ కలిసారు.

## ఫారెస్ట్ రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపమే రైతులకు శాపం

**- రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**సూర్య కామారెడ్డి/ గాందారి ప్రతినిధి జనవరి**

ఫారెస్ట్ రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపంతో కొంతమంది రైతులు ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన పోడు భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రెవెన్యూ ఫారెస్ట్ అధికారుల సమన్వయంగా సర్వే నిర్వహించిన పోడు భూముల రైతులకు న్యాయం చేయాలని కోదండ రెడ్డి సూచించారు. త్వరలోనే అర్హులైన వారికి పోడు భూమి పట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటీవల సీఎంతో మాట్లాడినప్పుడు సైతం పోడు రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాము నాయక్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, మర్కంటి భవాని, సునీల్ కుమార్, వెంకన్న యాదవ్, రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాల్ తుమ్మెద విత్తనోత్పత్తి క్షత్రానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

**- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని మాల్ తుమ్మెద ప్రభుత్వ విత్తన ఉత్పత్తి క్షత్రంలో మేలైన వంగడాలు ఉత్పత్తి చేసి రాష్ట్ర రైతులకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టి విత్తనోత్పత్తి క్షత్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యులు, అధికారులతో కలిసి మాల్ తుమ్మెద ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షత్రాన్ని సందర్శించారు. వితనోత్పత్తి క్షత్రంలో సాగుకు పనిచేసే పరిశీలించి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక విత్తనోత్పత్తి క్షత్ర అధికారులను క్షత్ర భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్తం రాష్ట్రంలో రైతులు ఒకే రకమైన పంటలను సాగు చేస్తుండ డంతో పంటలు దిగుబడి శాతం తగ్గింది అన్నారు. పంటలు దిగుబడి పెంచేందుకు భూసారం పెంపొందించేలా మాల్ తుమ్మెద ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షత్రంలో జనుము విత్తనాలను ఉత్పత్తి చేసి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, భూమి సునీల్ కుమార్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నరసింహా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, అధికారులు హరి వెంకట ప్రసాద్, కమిషన్ ఉద్యోగి రజిత, విత్తన క్షత్రం ఏ డి ఏ ఇంద్రసేన్, ఏవో సాయి కిరణ్, ఇంచార్జ్ తహశీల్దార్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.